RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 325 పేజీలు - 04 వెల - 05/- మంగళవారం 6 ఆగష్టు 2024

# అందరం కలిసి నడిస్తేనే అభివృద్ధి సాధ్యం

## కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు దిశా నిర్దేశం

- లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు నడవాలి
- ఐదేళ్ల విధ్వంసం నుంచి అభివృద్ధివైపు అడుగులు
- మంచి నిర్ణయాలు తీసుకుంటే భవిష్యత్తు తరాలకు మేలు
- పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం
- వినూత్న ఆలోచనలతో కలెక్టర్లు ముందుకు రావాలి
- కలెక్టర్ల సదస్సు చరిత్ర తిరగ రాయబోతోంది




**ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 05:**
గత ప్రభుత్వ ఐదేళ్ల విధ్వంస పాలనతో అందరూ నష్టపోయారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. బ్రాండ్ ఏపీని దెబ్బతీసేలా గత ఐదేళ్ల పాలన సాగింది. ఒకప్పుడు ఆంధ్రా అధికారులంటే దిల్లీలో ఒక గౌరవం ఉండేది. ఇప్పుడు చులకన భావం కలిగే పరిస్థితిని తీసుకొచ్చారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి అధికారులంతా అంకితం కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. లక్ష్యాలకు అనుగుణంగా అధికారులంతా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు. వెలగపూడి సచివాలయంలో నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడారు.

మిగతా 2లో

# జగన్‌వి ఫేక్ పనులు.. 'సాక్షి'వి ఫేక్ రాతలు.!

## - మంత్రి నారాలోకేశ్.

- -టీడీపీ కార్యకర్త ఎస్సై చొక్కా పట్టుకున్నట్టుగా సాక్షి దినపత్రికలో ఫొటో.
- -తప్పుడు రాతలకు చర్యలు తప్పవని లోకేష్ హెచ్చరిక.



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 05:
బాపట్ల జిల్లా భట్టిప్రోలులో ఓ టీడీపీ కార్యకర్త ఎస్ఐ చొక్కా పట్టుకుని దౌర్జన్యం చేశారంటూ ఆదివారం సాక్షిలో వచ్చిన కథనంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ మంత్రి నారా లోకేశ్ ఫైర్ అయ్యారు. సాక్షిలో తప్పుడు కథనం రాశారంటూ మండిపడ్డారు. మార్ఫింగ్ ఫొటోతో విష ప్రచారం చేస్తున్నారనీ, పోలీసులపై ఎటువంటి దాడి జరగలేదనీ అన్నారు. యజమాని జగన్ ఫేక్ పనులు చేస్తుంటే .. ఆయన క్విడ్ ప్రోకో విష పుత్రిక సాక్షి ఫేక్ రాతలు రాస్తోందని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆయన దుయ్యబట్టారు. శాంతి భద్రతలు కాపాడుతున్న పోలీసుల ఆత్మస్థైర్యం దెబ్బతీసేలా తప్పుడు రాతలు రాస్తే సాక్షిపై చర్యలు తప్పవు అంటూ లోకేశ్ హెచ్చరించారు.

# సీఎం హోదాలో భద్రత కల్పించాలని హైకోర్టును ఆశ్రయించిన జగన్.



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 05:
తనకు వ్యక్తిగత భద్రత తగ్గించారంటూ వైసీపీ అధినేత జగన్ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. తనకు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి సెక్యూరిటీని కొనసాగించేలా ఆదేశాలు ఇవ్వాలంటూ జగన్ పిటిషన్ దాఖలు చేశారు. కూటమి ప్రభుత్వం ఏకపక్షంగా తన భద్రతను తొలగించిందని, తనను అంతమొందించే లక్ష్యంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని జగన్ తన పిటిషన్ లో ఆరోపించారు. తనకు ప్రాణహాని ఉన్న విషయాన్ని పరిశీలించకుండానే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం తగదని పేర్కొన్నారు. అయితే, జగన్ కు భద్రత తగ్గించారన్న వాదనలను పోలీసు శాఖ, రాష్ట్ర ప్రభుత్వం కొట్టిపారేశాయి. నిబంధన మేరకే జగన్ కు భద్రత కేటాయించామని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. జగన్ కు జడ్ ప్లస్ సెక్యూరిటీ కొనసాగుతుందని తెలిపాయి.ముఖ్యమంత్రి హోదాలో ఉన్నప్పుడు అదనంగా కల్పించే భద్రతనే ఇప్పుడు తగ్గించామని పోలీసు శాఖ వెల్లడించింది. జగన్ కు ఇప్పుడు సీఎం హోదా భద్రత ఇవ్వడం కుదరదని అధికారులు తేల్చిచెప్పారు. కాగా, జూన్ 3వ తేదీ నాటికి తనకు 900 మంది పోలీసులతో భద్రత ఉండేదని, ఇప్పుడు కూడా అదే భద్రత కావాలని జగన్ తరఫు న్యాయవాదులు పేర్కొన్నారు. జగన్ కు కేటాయించిన బుల్లెట్ ప్రూఫ్ వాహనం కూడా సరిగా లేదని తెలిపారు.

# ముగిసిన టెట్ దరఖాస్తుల స్వీకరణ.

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 05:
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మెగా డీఎస్సీ నిర్వహించడానికి ముందుగా ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ కు నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి గడువు ఈ నెల మూడవ తేదీతో ముగిసింది. ఈ టెట్ పరీక్షలకు అధిక సంఖ్యలో 4,27,300 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. సెకండరీ గ్రేడ్ టీచర్ విభాగంలో పేపర్ 1-ఎ కు 1,82,609 మంది, సెకండరీ గ్రేడ్ టీచర్ ప్రత్యేక విద్య పేపర్ 1- బి కు 2,662 మంది దరఖాస్తు చేసుకున్నారు.స్కూల్ అసిస్టెంట్ టీచర్ విభాగంలో పేపర్ 2- ఏ లాంగ్వేజెస్ కు 64,036 మంది, మాథ్స్ అండ్ సైన్స్ కు 1,04,788 మంది దరఖాస్తు చేసుకోగా సోషల్ స్టడీస్ లో 70,767 మంది దరఖాస్తు చేసుకున్నారు. స్కూల్ అసిస్టెంట్ టీచర్ ప్రత్యేక విద్య పేపర్ 2- బి విభాగంలో 2438 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.గతంలో నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం టెట్ పరీక్షలు నిర్వహిస్తామని అభ్యర్థులందరూ పరీక్షలకు సన్నద్ధం కావాలని పాఠశాల విద్య డైరెక్టర్ శ్రీ విజయరామరాజు ఒక ప్రకటనలో తెలియజేశారు.

AP - TET

# భూ వివాద అర్జీలు 10 నుంచి 50 శాతానికి పెరిగాయి.!

- -ఒక్కసారిగా ఇలా పెరిగాయంటే గత ఐదేళ్లలో ఏదో తప్పు జరిగింది.
- -ప్రజా ఫిర్యాదుల పరిష్కారమే కలెక్టర్ల ప్రథమ కర్తవ్యం.
- -రెవెన్యూ కార్యాలయాల భద్రతపై దృష్టి పెట్టండి.
- -స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా.



2లో

# ఎస్సీ వర్గీకరణ తీర్పుపై ఎన్డీఏలో చీలికలు.!

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ ఆగస్టు 05:

రాష్ట్రాలు ఎస్సీ కులాల ఉపవర్గీకరణ చేసుకోవచ్చంటూ సుప్రీంకోర్టు తాజాగా ఇచ్చిన చారిత్రక తీర్పు ఇప్పుడు కేంద్రంలో అధికార ఎన్డీయేను కుదిపేస్తోంది.సంకీర్ణ భాగస్వాముల మధ్య ఈ తీర్పు చిచ్చురేపేలా ఉంది. సుప్రీంకోర్టు తీర్పును కేంద్రంలో కీలక మిత్రపక్షం టీడీపీ స్వాగతిస్తుండగా.. మరో భాగస్వామి లోక్ జన్ శక్తి పార్టీ మాత్రం వ్యతిరేకిస్తోంది. దీనిపై సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేసేందుకు కూడా సిద్ధమవుతోంది. దీంతో బీజేపీ ఇరుకునపడుతోంది.గతవారం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు తర్వాత టీడీపీ నేతలతో పాటు దక్షిణాదికి చెందిన బీజేపీ నేతలు కూడా సంతోషం వ్యక్తం చేశారు. అయితే బీజేపీ బలంగా ఉన్న ఉత్తరాదిన మాత్రం ఈ తీర్పు చిచ్చురేపుతోంది. ముఖ్యంగా బీహార్



తో పాటు హిందీ హార్ట్ ల్యాండ్ రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, ఉత్తర్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి చోట్ల సుప్రీంకోర్టు తీర్పు ప్రభావం పడనుంది. అందుకే ఇప్పుడు దళితుల ప్రతినిధిగా చెప్పుకునే యూపీ నేత మాయావతి సైతం ఈ తీర్పును వ్యతిరేకిస్తున్నారు.

మిగతా 2లో

# ఏపీలో షర్మిల పాదయాత్ర చేయబోతున్నారా.?



2లో

# అందరం కలిసి నడిస్తేనే అభివృద్ధి సాధ్యం

*(మొదటి పేజీ తరువాయి)*

ప్రతి నెలా ఒకటో తేదీన 'పేదల సేవలో' కార్యక్రమంలో అధికారులు పాల్గొని ప్రజలతో మమేం కావాలని దిశానిర్దేశర చేశారు. పేదరిక నిర్మూలనకు వినూత్న ఆలోచనలతో కలెక్టర్లు ముందుకు రావాలన్నారు. పార్టీ ఆఫీస్‌కి వెళ్లేటపుడు పెద్ద ఎత్తున ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయని.. 5వేల ఫిర్యాదుల్లో సగం భూ సమస్యలే ఉన్నాయని చెప్పారు. జగన్ పాలనలో పెద్ద ఎత్తున భూ కబ్జాలు, అవకతవకలు జరిగాయన్నారు. సర్వే రాళ్లు, పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ ఫొటో వేసుకోవాలన్న దుర్మార్గపు ఆలోచన గతంలో చూశామని వివరించారు. ఇసుక, మైనింగ్ వ్యవహారాల్లో ఇబ్బందులు తొలగించాలని అధికారులకు సీఎం సూచించారు. ఉచిత ఇసుక విధానం అమల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. కేవలం ఇసుక తవ్వకం, రవాణాకే ఛార్జీలు వసూలు చేయాలి. రవాణా ఛార్జీలు పెరగకుండా అతి దగ్గరగా ఇసుక రీచ్ పెట్టాలి. ఎప్పటికప్పుడు రవాణా ధర ప్రజలకు తెలియాలి. అధికారులెవరైనా సరైన నిర్ణయం తీసుకోకపోతే వారిని అక్కణ్నుంచి తప్పిస్తా.సచివాలయంలో ఇసుక బుకింగ్ చేస్తే రవాణా ఛార్జీలే చెల్లించేలా ఉండాలి. ఇసుక రీచ్ నుంచి ఇంటి వరకు తక్కువ ఛార్జీతో ఇసుక వచ్చేలా ఉండాలి. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరించవద్దు. సహజ వనరుగా వచ్చిన ఇసుకను ఇష్టానుసారంగా దోపిడీ చేశారు. సుప్రీం కోర్టు చెప్పినా మభ్యపెట్టే ప్రయత్నం చేశారు. ఇసుక విషయంలో చాలా అక్రమాలు జరిగాయి. వాటిపై సీఐడీ విచారణ చేస్తున్నాం. నిందితులను శిక్షిస్తాం. భూగర్భ జలాలను పెంచుకునేలా మనం ప్రయత్నం చేయాలి. చెక్ డ్యామ్‌లకు మరమ్మతులు చేయాలి. ముందుగా అన్ని రిజర్వాయర్లు, చెరువులను పూర్తిగా నింపండి. గత ప్రభుత్వం గేట్ల మరమ్మతులకు డబ్బులివ్వకుండా నిర్లక్ష్యం చేసిందని చంద్రబాబు అన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి భేటీ ఇదే కావడం గమనార్హం. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కలెక్టర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఏపీ విజన్ డాక్యుమెంట్‌ను అక్టోబర్ 2న విడుదల చేస్తామని, కలెక్టర్‌లు ఆఫీసులో మాత్రమే కాకుండా ఫీల్డ్ విజిట్ కూడా చేయాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ఏం జరుగుతుందో అందరూ తెలుసుకోవాలన్నారు. గ్రామంలోకి వెళితే పెద్దపెద్ద సభలు వద్దని, తాను కూడా త్వరలో ఆకస్మిక తనికీలు చేస్తానని చెప్పారు. హైదరాబాద్‌ను అభివృద్ధిని చేసింది ఆఫీసర్లేనని.. ప్రజలు మమ్మల్ని ఎన్నుకున్నారు కాబట్టి మేము మీతో పనిచేయించాలి.. మేమే పనిచేయాలి అంటే కుదరదని సీఎం చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు డ్రైన్‌లలో ఐఏఎస్ ఆఫీసర్లను దించిన రోజులు కూడా ఉన్నాయన్నారు. తరువాత అంత కఠినంగా తాము పోలేదు... హైదరాబాద్‌ను కూడా మీరే బిల్డ్ చేశారని.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్పినట్టు కనీస అవసరాలు అందరికి అందిచే విషయంలో ఓ క్లారిటీ రావాలన్నారు. వేస్ట్ ఎనర్జీ ప్లాంటులు తెస్తే రెండు అందుబాటులోకి వచ్చాయని అయితే వాటిని డిస్మాంటిల్ చేశారన్నారు. హెడ్ క్వార్టర్‌కు రోడ్లు, కనెక్టివిటీ, పోర్టుల వృద్ధి చేయాలని, వాటితోపాటు టూరిజానికి కూడా ప్రయారిటీ ఇవ్వాలని సూచించారు. ఎంత పెట్టుబడి పెట్టామనేదానికంటే ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయన్నదే ముఖ్యమని, డెమొగ్రాఫిక్స్ మేనేజ్‌మెంట్ చేయడం ఎంతో అవసరమని సీఎం చంద్రబాబు అన్నారు. లింకింగ్ ఆఫ్ రివర్స్ అనేది మన రాష్ట్రంలో అయినా చేయగలగాలని.. అప్పుడు కరవు రహిత రాష్ట్రాన్ని చూడగలుగుతామని అన్నారు. స్కిల్ సెన్సెస్ ఇదికోర్ ప్రోగ్రాం లాస్ట్‌కు వచ్చేసరికి జిల్లా, మండల లెవల్ జీఎస్‌డీపీ కూడా తీస్తామని, వర్క్ హర్డ్, వర్క్ స్మార్ట్ , థింక్ గ్లోబల్లీ ఉండాలని, కలెక్టర్లు అందరికి చెపుతున్నామని, వారి కేరియర్ బాగుండాలి.. వారు ఎంత చేస్తే అంత ఎంకరేజ్ చేస్తాం... ఆల్ ది బెస్ట్ టూ కలెక్టర్స్ అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. ఇవాళ జరుగుతున్న కాన్ఫరెన్స్ చరిత్రాత్మకమైన కాన్ఫరెన్స్ అని, చరిత్ర తిరగరాయబోతోందని అన్నారు. అయిదేళ్లకు ముందు ఇదే కలెక్టర్ కాన్ఫరెన్స్‌లో అప్పటి ముఖ్యమంత్రి ప్రజావేదికను కూలగొడతానని అన్నారని, గతంలో తాను సీఎం అయినప్పుడు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని... అయితే ఇప్పుడు మాత్రం ఆఫీసర్లలో మోరల్ దెబ్బతిన్నదని అన్నారు. ఈ రాష్ట్రానికి బ్రాండ్ ఏపీ దెబ్బతిన్నదని... అధికారుల మనోభవాలను దెబ్బతీసారన్నారు. ఢిల్లీకి ఇక్కడి నుంచి వెళ్లిన వారు కేంద్రంలో, ఆర్‌బీఐలో చాలా కీలకం అయ్యారని.. వరల్డ్ బ్యాంకులో కూడా పనిచేశారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. చిన్న తప్పు జరిగితే దాన్ని సరిచేయెచ్చు... అయితే విధ్వంసం జరిగిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే ఎంతో ప్రయత్నం చేయక తప్పదన్నారు. తాను మొదటి సారి ముఖ్యమంత్రి అయినప్పుడు కరెంటులేని గ్రామాలు ఉన్నాయని... ఇప్పుడు డ్రైవర్ లెస్ కార్లు వచ్చేశాయన్నారు. గతంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాక కాంపిటేటివ్ ఎకానిమీగా పోటీ పడ్డామని.. 2029కి మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ గట్టిగా పనిచేస్తే 2047 నాటికి మొదటి స్థానంలోకి వెళు తామని పేర్కొన్నారు. మనం గణితంలో ఎంతో ముందున్నామని... బ్రిటిష్ వారు ఇంగ్లీష్‌ను వదిలి పెట్టిపోయారని, ఈ రెండు ఐటికి డెడ్లీ కాంబినేషన్ దాన్ని అందిపుచ్చుకున్నామన్నారు. 1995 హైదరాబాద్‌లో బెస్ట్ ఎకోసిస్టమ్ క్రియేట్ చేయగా.. దాన్ని తరువాత వచ్చిన వారు కొనసాగించారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ప్రపంచంలో అతి ఎక్కువ పెర్ కెపిటా ఇన్ కం సాధించిన వారు ఇండియన్స్ అని.. అందులో 30 శాతం తెలుగువారు ఉన్నారన్నారు. ఈ అయిదేళ్లలో ఎన్నివిధాల ఇబ్బందులు పడ్డామో.. అన్ని విధాలా భాదింపబడ్డామన్నారు. ఎన్నికల్లో పునర్‌నిర్మాణం చేస్తామని పవన్ కళ్యాణ్, తాను హామీ ఇచ్చామని... ఇంకా ఎన్నో సమస్యలు వచ్చాయని తెలిపారు. ఈ రాష్ట్రం దశ దిశను సూచించేదిగా ఈ కలెక్టర్ కాన్ఫరెన్స్ ఉంటుందన్నారు. ప్రజా వేదిక ఉంటే అక్కడ పెట్టేవాళ్లమని, బటయపెట్టడం ఇష్టం లేక ఇక్కడే పెట్టామని చెప్పారు. గత ప్రభుత్వం అయిదేళ్లలో ఒక్కసారి కూడా కలెక్టర్ కాన్ఫరెన్స్ పెట్టలేదంటే ఎంతదారుణమో అర్థం చేసుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజల నుంచి వస్తున్న సమస్యల్లో 80 శాతం రెవెన్యూ సంబంధిత అంశాలేనని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఆ శాఖను ప్రక్షాళన చేయాల్సిన అవసరముందని చెప్పారు. స్వార్థం కోసం గత పాలకులు ఎన్నో అరాచకాలు చేశారన్నారు. అన్ని వ్యవస్థలు దెబ్బతిన్నాయని తెలిపారు. నిర్వీర్యమైన వ్యవస్థలను చక్కదిద్దాల్సిన అవసరముందన్నారు. ప్రజల హక్కులన్నీ నిర్వీర్యం చేసేలా తెచ్చిన ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని రద్దు చేసిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. ఈనెలలోనే అన్న క్యాంటీన్లను పునరుద్ధరించబోతున్నట్లు చెప్పారు.

## భూ వివాద అర్జీలు 10 నుంచి 50 శాతానికి పెరిగాయి.!

ఆంధ్ర ప్రగతిఅమరావతి ఆగస్టు 05: ప్రభుత్వానికి ప్రజల నుంచీ వచ్చే అర్జీల్లో గతంలో కేవలం 10 శాతం మాత్రమే భూ వివాదాలకు సంబంధించి ఉండేవని, అయితే ఇప్పుడు అనూహ్యంగా ఆ అర్జీలు 50 శాతంపైగా పెరిగాయని, అంటే గత ఐదేళ్లలో ఏదో జరిగిందనే అనుమానాలు కలుగుతున్నాయని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా అన్నారు. కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి అందుతున్న ఈ భూ వివాదాల అర్జీల పరిష్కారానికి కలెక్టర్లందరూ మొదటి ప్రాధాన్యమివ్వాలని కోరారు. గత ఐదేళ్ల లో తమ భూమిని కబ్జా చేశారని దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారనే ఫిర్యాదులు ప్రభుత్వానికి కుప్పలు తెప్పలుగా వస్తున్నాయని చెప్పారు. గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో భూ వివాద సంబంధిత ఫిర్యాదులు, అర్జీలు వచ్చేవి కావని తెలిపారు. అంటే గత ఐదేళ్లలో ఏదో తప్పు జరిగిందనే అభిప్రాయం ఇది కలిగిస్తోందని, ఇప్పుడు ఆ ఫిర్యాదులన్నీ పరిష్కరించాల్సిన బాధత్య మనపైన ఉందన్నారు. చాలా చోట్ల అసైన్డ్ భూములు, ఇనామ్ భూముల విషయంలో అక్రమాలు జరిగాయి, చాలా చోట్ల డి పట్టాలను కూడా గిఫ్ట్‌గా ఇచ్చేశారని వీటన్నిటిపైనా విచారణ జరిపి రికార్డులు పునః పరిశీలించాలన్నారు. తిరుపతి, చిత్తూరు, వైయస్సార్ కడప, అన్నమయ్య, ప్రకాశం, సత్యసాయి జిల్లాల్లో ఇలాంటి వివాదాలు ఎక్కువగా ఉన్నాయని, ఈ జిల్లాల్లో భూ వివాదాలు పరిష్కరించడానికి డిప్యూటీ కలెక్టర్ నేతృత్వంలో ఒక కమిటీ వేసి పరిష్కరించాలన్నారు. ముందుగా ఈ జిల్లాల్లో ఒక మండలాన్ని ఎంపిక చేసుకుని ఈ కమిటీ అక్కడ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఈ ఫిర్యాదులను పరిష్కరించాలని, నెల రోజుల్లోపు ఇది పూర్తీ కావాలని ఆదేశించారు.

జిల్లా కలెక్టర్లపైన ఎంతో నమ్మకంతో ప్రజలు అర్జీలు ఇవ్వడానికి వస్తారని, వాటి పరిష్కారమే తమ ప్రథమ కర్తవ్యంగా కలెక్టర్లు పనిచేయాలని కోరారు. జిల్లా కలెక్టర్లే ప్రభుత్వ పనితీరుకు ప్రతీకగా నిలుస్తారని చెప్పారు. ప్రజలిచ్చే ఫిర్యాదులు పరిష్కరించకుండా ఉదాసీనత ప్రదర్శిస్తే వారిలో ప్రభుత్వం పట్ల నమ్మకం సన్నగిల్లుతుందన్నారు. వచ్చిన ఫిర్యాదులు పరిష్కరించనప్పుడే ప్రజలు సచివాలయానికి, ప్రజా ప్రతినిధులు, మంత్రుల చుట్టూ తమ సమస్య పరిష్కారం కోసం ప్రదక్షిణలు చేస్తుంటారని చెప్పారు. కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేస్తే సమస్య పరిష్కారమవుతుందనే నమ్మకం కలిగించాలన్నారు. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం అగ్ని ప్రమాద సంఘటన రెవెన్యూ కార్యాలయాల వద్ద భద్రతా వైఫల్యాలను తెలియజేసిందన్నారు. అక్కడ 56 సంవత్సరాల వీఆర్ ఏను రాత్రి పూట కాపలా ఉంచారని, అలాగే సీసీ కెమరాలు కూడా పనిచేయలేదన్నారు. రాష్ట్రంలోని అన్ని రెవెన్యూ కార్యాలయాలు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు ఈ భద్రతాపరమైన అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. శాశ్వత కుల ధృవీకరణ పత్రాలు జారీ చేసే దిశగా కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు.

## ఏపీలో షర్మిల పాదయాత్ర చేయబోతున్నారా.?

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 05: ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల పాదయాత్రకి సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఆమె ఏర్పాట్లు కూడా సిద్ధం చేసుకుంటున్నారని సమాచారం. వాస్తవానికి ఎన్నికల ఫలితాలు వచ్చి 2 నెలలు కూడా కాకుండానే ఆమె ఇలాంటి నిర్ణయం తీసుకుంటారని ఎవరూ ఊహించరు. కానీ, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఎన్నికలకు ముందు కాకుండా ఇప్పటి నుంచే పార్టీని బలోపేతం చేయాలని, ముఖ్యంగా తన హవా చలాయించాలంటే కచ్చితంగా తన ముద్రపడాలంటే ప్రజల్లో ఉండాలని ఆమె నిర్ణయించుకున్నట్టు కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.



గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర 2004 ఎన్నికలకు ఏడాదిన్నర ముందు ప్రారంభించారు. అలాగే భారత్ జూడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ కూడా రెండేళ్ల ముందే యాత్ర ప్రారంభించి రెండు విడతలుగా పూర్తి చేశారు. ఇప్పుడు ఏపీలో 2.8% మాత్రమే ఉన్న ఓటు బ్యాంకును పుంజుకునేలా చేయడంతో పాటు నాయకులను బలోపేతం చేయాల్సిన అవసరం షర్మిలకు ఏర్పడింది. ఇప్పటినుంచి క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు తాను పుంజుకునేలా వ్యూహాత్మకంగా అడుగులు వేయాలని భావిస్తున్నారు.

ముఖ్యంగా వైసిపి నుంచి బలమైన నాయకులు బయటకు రావాలన్నా, తన పార్టీలో చేరాలన్నా ముందు ప్రజల్లో తన విశ్వసనీయతను పెంచుకోవడంతోపాటు ప్రజల్లో బలోపేతం కావాలని వ్యూహాన్ని ఆమె రచించినట్టు తెలుస్తోంది. దీనిలో భాగంగా పాదయాత్ర చేస్తానని ఇప్పటికే పార్టీ అధిష్టానానికి షర్మిల సమాచారం అందించినట్లు రఘువీరారెడ్డి వంటి నాయకులు చెప్తున్నారు. అంటే ఇది అధికారికంగా బయటికి రాకపోయినా అంతర్గత చర్చల్లో మాత్రం షర్మిల పాదయాత్రకు సిద్ధమవుతున్న విషయాన్ని చాలామంది నాయకులు ఒప్పుకుంటున్నారు.

మొత్తంగా మూడు విడతల్లో చేయాలనే ఉద్దేశంతో షర్మిలో ఉన్నారని సమాచారం. ఉత్తరాంధ్ర అదేవిధంగా రాయలసీమ అలాగే కోస్తా జిల్లాల్లో మూడు విడతలుగా పాదయాత్ర చేసి సుదీర్ఘ కాలం పాటు ప్రజల్లో ఉండటం ద్వారా పార్టీని బలోపేతం చేయడంతో పాటు వైయస్ వారసత్వాన్ని కూడా తాను అందిపుచ్చుకునేలా అడుగులు వేస్తున్నారనేది మీరు మాట.

దీనికి పార్టీ అధిష్టానం నుంచి ఇంకా అనుమతి రావాల్సి ఉందని వస్తే కనుక షర్మిల వచ్చే ఏడాది ప్రారంభం నుంచి పాదయాత్ర ప్రారంభించే అవకాశం ఉందని సీనియర్ నాయకులు చెబుతుండడం గమనార్హం. అయితే ఇది అధికారికంగా కాదు. కానీ అంతర్గత చర్చల్లో మాత్రం జోరుగానే ప్రచారం జరుగుతోంది. మరి ఏం చేస్తారో చూడాలి.

## కోట్ల ఎమ్మెల్యేగా గెలిచిన అసంతృప్తిగా ఉన్నారా..?

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఆగస్టు 05: కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కుమారుడు. ప్రస్తుతం ఆయన ఒక ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. డోన్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.టీడీపీ లో చేరిన కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి తన కుటుంబ గౌరవం, ప్రతిష్ట కోసమైనా తనకు మంత్రి పదవి దక్కుతుందని భావించారు. డోన్ లో గెలిచి చంద్రబాబు మంత్రివర్గంలో చోటు దక్కుతుందని గట్టిగా భావించారు. కానీ ఆయనకు కొన్ని కారణాల రీత్యా చంద్రబాబు మంత్రివర్గంలో స్థానంల దక్కలేదు. దీంతో ఆయన సాధారణ ఎమ్మెల్యేగానే మిగిలిపోయారు. నిజానికి ఆయన అనుకున్నది వేరు. జరుగుతున్నది వేరు. దీంతో అసలు కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి టీడీపీలో ఉన్నారా? అన్న అనుమానం కూడా కలుగుతుంది.



కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి ప్రజలతో త్వరగా కలసిపోడన్న పేరున్నా .. ఆయన చాలా రోజుల తర్వాత శాసనసభకు పోటీ చేశారు. నిజానికి ఆయన కర్నూలు పార్లమెంటుకు పోటీ చేయాలని ఉన్నా.. చంద్రబాబు డోన్ టిక్కెట్ ఇవ్వడంతో తప్పని సరి పరిస్థితుల్లో ఆయన శాసనసభకు పోటీ చేయాల్సి వచ్చింది. ఆయన ఎన్నికల వేళ నేరుగా కూడా ప్రజలతో చెప్పారు. తాను కర్నూలు పార్లమెంటుకు పోటీ చేయాల్సి ఉందని, అయితే అనివార్య కారణాలతో పోటీ చేయలేకపోయానని కన్నీటి పర్యతంతమయ్యారు. అంటే చంద్రబాబు అధికారంలోకి వచ్చినా తనకు మంత్రి వర్గంలో స్థానం దక్కదని ఆయన ముందే ఊహించారా? అన్న ప్రశ్న తలెత్తుతుంది.

నిజానికి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి ఎప్పుడూ శాసనసభ వైపు చూడలేదు. ఢిల్లీ వైపు ఆయన చూపు ఉంటుంది. పార్లమెంటు సభ్యుడిగా ఉంటే ఆ గౌరవం వేరు అని ఆయన భావిస్తారు. కుటుంబానికి ఉన్న ప్రతిష్టతో పాటు గౌరవం కూడా నిలబడుతుందని ఆయన ఆశిస్తారు. కానీ ఈసారి మాత్రం అలా జరగక పోవడంతో డోన్ నియోజకవర్గంలో ఆయన తప్పనిసరి పరిస్థితుల్లో పోటీ చేయాల్సి వచ్చింది. తీరా గెలిచిన తర్వాత కనీసం మంత్రి పదవి అయినా దక్కుతుందని భావిస్తే అది కూడా దక్కలేదు. కర్నూలు జిల్లా నుంచి టీజీ భరత్, బీసీ జనార్ధన్ రెడ్డిలు మంత్రులుగా ఎంపిక చ్టేసుకోవడంతో కోట్ల సాధారణ ఎమ్మెల్యేగానే మిగిలిపోయారు.

దీంతో పాటు కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డికి మంత్రివర్గంలో స్థానం కల్పిస్తే కేఈ వర్గం కూడా గుర్రుమంటుందని చంద్రబాబు భావించి ఉండవచ్చు. అది కూడా ఆయనకు మైనస్ పాయింట్ గా మారిందనే చెబుతారు. అందుకే ఇటు కేఈ కుటుంబంలో గెలిచిన శ్యాంబాబుకు గాని, కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డికి గాని మంత్రి పదవి ఇవ్వకుండా చంద్రబాబు రెండు కుటుంబాలను పక్కనపెట్టారంటారు. ఈ నేపథ్యంలో కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి గెలిచిన తర్వాత యాక్టివ్ గా లేరు. ఆయన మాటే వినిపించడం లేదు. కేవలం డోన్ నియోజకవర్గానికే పరిమితమయ్యారు. కర్నూలు జిల్లా రాజకీయాలకు కూడా ఆయన దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. గెలిచి కూడా ఇంత నిరాశలో ఉన్నది కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి మాత్రమేనంటూ కామెంట్స్ వినపడుతున్నాయి.

## భూఅక్రమాలపై సమగ్ర విచారణ జరిపి

### బాధితులకు న్యాయం చేయాలి.!

### -సీపీఐ నేత రామకృష్ణ



ఆంధ్ర ప్రగతి అనంతపురం ఆగస్టు 05: రాష్ట్రవ్యాప్తంగా గత ఐదేళ్లలో జరిగిన భూ అక్రమాలపై సమగ్రమైన విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. అనంతపురంలో ఆయన స్థానికుల నాయకులతో సమావేశమయ్యారు. మదనపల్లిలో ఏకంగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైల్స్ తగలబెట్టారంటే భూ అక్రమార్కులు ఏ స్థాయికి వెళ్లారో అర్థమవుతుందన్నారు. ఇందులో మాజీ మంత్రి పెద్దిరెడ్డి పేరు వినిపిస్తోందని పేర్కొన్నారు. పెద్దిరెడ్డి భార్య పేరు మీద వందల ఎకరాల భూములు ఉన్నట్టు తెలుస్తుందన్నారు. కేవలం ఒ?క్క జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉందన్నారు. ఏపీలో జరిగిన భూ అక్రమాలపై సమగ్ర విచారణ చేయించాలని బాధితులతో కలసి ఈ నెల 20న విజయవాడలో సదస్సు నిర్వహిస్తున్నట్టు రామకృష్ణ తెలియజేశారు. మరోవైపు రాయలసీమలో కరవు పరిస్థితులపై ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన స్పందించాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. రైతులకు ఇస్తానన్న పెట్టుబడి సాయం 20 వేలతో పాటు ప్రత్యామ్నాయ విత్తనాలు ఉచితంగా ఇవ్వాలన్నారు.

### ఎస్సీ వర్గీకరణ తీర్పుపై

## ఎన్డీఏలో చీలికలు.!

*(మొదటి పేజీ తరువాయి)*

ఈ నేపథ్యంలో బీజేపీ సుప్రీంకోర్టు తీర్పుపై అధికారికంగా స్పందించేందుకు ఇష్టపడటం లేదు. అసలు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ కులాల ఉపవర్గీకరణ జరగాలంటే దేశవ్యాప్తంగా జనగణన చేయక తప్పని పరిస్థితి. దీన్ని బీజేపీ ముందునుంచీ వ్యతిరేకిస్తోంది. ప్రస్తుతం బీజేపీకి దక్షిణాదిన లాభం చేసే, ఉత్తరాదిన నష్టం చేసే సుప్రీంకోర్టు తీర్పుపై కాషాయ నేతలు స్పందించేందుకు భయపడుతున్నారు. ముఖ్యంగా రిజర్వేషన్లను బీజేపీ తీసేస్తుందని విపక్ష ఇండియా కూటమి చేస్తున్న ప్రచారానికి ఉత్తరాదిన ఈ తీర్పు బలం చేకూర్చేలా ఉంది.

మరోవైపు కాంగ్రెస్ పార్టీ కూడా సుప్రీంకోర్టు తీర్పుపై స్పష్టంగా స్పందించే పరిస్థితి లేదు. దక్షిణాది సీఎంలు రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య వంటి వారు దీన్ని స్వాగతిస్తుండగా. ఉత్తరాది నేతలు మాత్రం స్పందించడం లేదు. అలాగే సుప్రీం తీర్పులో దళితులకూ క్రిమిలేయర్ నిబంధన (ఆదాయ పరిమితి) పెట్టాలన్న అంశాన్నీ ఇప్పుడు చాలా పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీతో సంబంధం లేకుండా ఎన్డీయే మిత్రపక్షం లోక్ జన్ శక్తి పార్టీ సుప్రీంకోర్టులో దాఖలు చేసే రివ్యూ పిటిషన్ కీలకంగా మారింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 6 ఆగస్టు 2024

# విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర బాధ్యతలలో నంద్యాల వాసులు.

ఆంధ్ర ప్రగతికి నంద్యాల ఆగస్టు 05:




విశ్వ హిందూ పరిషత్ సంస్థాగత పురోగతిలో భాగంగా గత రెండు రోజుల పాటు తిరుపతి జిల్లా వరదయ్యపాలెం ఏకం క్యాంపస్ లో జరిగిన రాష్ట్ర సమావేశాలలో నంద్యాల కు చెందిన యర్రం విష్ణు వర్ధన్ రెడ్డి ని రాష్ట్ర ఉపాధ్యక్షులుగా , పోలేపల్లి సందీప్ ని బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ గా, బుగ్గన చంద్ర మౌళీశ్వర రెడ్డి ని జిల్లా అధ్యక్షులుగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు నంది సాయి రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన వారు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మద్దిలేరు వాగులో పూడుకపోయిన గుర్రపుడెక్కను తొలగించండి

**-సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ డిమాండ్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 05:



నంద్యాల పట్టణం లోని హరిజనవాడ బైటిపేట ను అనుకోని వున్నా మద్దిలేరు వాగులో గుర్రపుడెక్కతో పుడుకపోవడం వలన రైతులు మరియు రజకులు ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ (యం యల్ )లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ ఆరోపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మద్దిలేరు వాగును అనుకోని వున్నా పోలాలకు నీరు పెట్టుకోవాలన్న పశువులకు నీరు తాపాలన్న మరియు చుట్టూ ప్రక్కల వున్నా రజకులు బట్టలు ఉతకాలన్న గుర్రపుడెక్కతో పూడుకపోవడం తో వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు అందువలన మునిసిపల్ కమీషనర్ స్పందించి వెంటనే గుర్రపుడెక్కను తొలగించి రైతులను రజకులను ఆదుకోవాలని వారు కోరారు హరిజనవాడ లోని మద్దిలేరు వాగు వంతెన పురాతనమైనది వంతెన కూలడానికి సిద్దంగా వుంది గతంలో తొమ్మిది ఏండ్ల పాలన చేసిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం లో ఇక్కడ వంతెన ఎత్తు పెంచి కడతాను అని మాట ఇచ్చారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఇప్పటికయినా అప్పుడు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేని తరుణం లో రైతులతో కలిసి మునిసిపల్ కార్యాలయం యందు ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

# వీఆర్ఏ నాగ అంజనమ్మకు న్యాయం చేయాలి..

## హేళన చేసిన వారిని సస్పెండ్ చేయాలి.!

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 05:




నంద్యాల జిల్లా గడివేముల ఎంఆర్ఓ కార్యాలయం వివాదాలకు నిలయంగా మారింది , మమ్మల్ని ఎవరేం చేస్తారులే అనుకున్నారో ఏమో గానీ , ఎవరైతే మాకేంటి అన్నట్లుగా ఉంది వ్యవహారం.

వివరాల్లో కెళితే గడివేముల మండల కేంద్రానికి చెందిన పుట్టుకతోనే అంధురాలు గువ్వల నాగఅంజనమ్మ %ం/శీ% రామాంజనేయులు, కష్టపడి చదివి 2014లో గడివేముల మండల ఎంఆర్ఓ కార్యాలయంలో వీఆర్ఏ గా విధులు నిర్వహిస్తున్నారు. గత కొంత కాలంగా గడివేమల ఏంఆర్ఓ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ ఎల్లా సుబ్బయ్య , అటెండర్ తిమ్మరాజు అంధురాలనే నెపంతో హేళన చేస్తూ , వారు మధ్యాహ్నం భోజన సమయంలో తిన్న ప్లేట్లను , క్యారియర్లను కడిగిస్తూ , ఇదే వీఆర్ఏ నాగ అంజనమ్మ తల్లి కార్యాలయంలోనే వంట చేయించుకొని తింటూ పేట్రేగిపోతున్నారనీ , ఓ అంధురాలైన మహిళకు బాసటగా ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ వామపక్ష పార్టీ నాయకులు నిలిచారు. ఈ విషయమై నేడు కలెక్టరేట్ లోని ప్రజా సమష్యల పరిష్కార వేదికలో డీఆర్ఓ పద్మజ మేడం కి సమష్యను వివరించారు. ఈ సందర్భంగా అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ వామపక్ష పార్టీ (ఏ.ఐ.ఎఫ్.బి) రాష్ట్ర కార్యదర్శి రామినేని రాజునాయుడు మాట్లాడుతూ తక్షణమే గడివేముల ఎంఆర్ఓ కార్యాలయాన్ని ప్రక్షాళన చేయాలని , సోలార్ పరిశ్రమలో కూడా అనేక అవకతవకలకు కార్యాలయ సిబ్బందే సహకరించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నేతలు చాకలి వెంకటేశ్వర్లు , వేణుమాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కళార్చనలో సామాజిక అంశాలపై చిత్రలేఖనం పోటీలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 05:



కళారాధన నంద్యాల ఆధ్వర్యంలో, నంద్యాల ఐఎంఏ లయన్స్ క్లబ్ ల సంయుక్త సహకారంతో దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సోమ వారం ఉదయం సామాజిక అంశాలపై చిత్రలేఖనం పోటీలు టౌన్ హాల్ ప్రాంగణంలో నిర్వహించారు. 300 మంది వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు సబ్ జూనియర్, జూనియర్ ,సీనియర్ విభాగాలలో పాల్గొన్నారు. విద్యార్థులు వివిధ సామాజిక సమస్యలపై, దురాచారాలపై తమ కుంచెలతో చక్కటి చిత్రాలు వేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిజాముద్దీన్, కళారాధన యువజన విభాగం అధ్యక్షుడు రంగనాథ్, నిర్వాహకులు మున్నా, హర్ష పోటీలు పర్యవేక్షించారు

**.మంగళ వారం నిర్వహించే పోటీలు:**తెలుగు హిందీ ఆంగ్ల భాషల్లో సబ్ జూనియర్ జూనియర్ సీనియర్ విభాగాలలో చక్కటి చేతి వ్రాత పోటీలు టౌన్ హాల్ ప్రాంగణంలో నిర్వహిస్తారు.

# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

**-పారిశుధ్యానికి టోల్ ఫ్రీ నెంబర్ 7993812160**

**-పిజిఆర్ఎస్ కు 182 అర్జీలు. -జిల్లా రెవెన్యూ అధికారి ఎ.పద్మజ.**







ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 05:

ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎ. పద్మజ జిల్లాధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాల్ లో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం - (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి పద్మజ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. జిల్లాలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువు లోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్లకుండా చూడాలన్నారు. వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జిదారులను సంతృప్తిపరిచేలా చూడాలని ఆమె అధికారులను సూచించారు.

### -పారిశుధ్యానికి టోల్ ఫ్రీ నెంబర్ 7993812160

గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్య పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని డిఆర్ఓ ఏ పద్మజ డిపిఓ మంజులవాని, పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. స్వచ్ఛభారత్ - స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టి పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మురికి కాల్వలను పరిశుభ్రం చేస్తూ డ్రైనేజీ వ్యవస్థను చక్కగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించి క్లోరినేట్ చేసిన నీటినే సరఫరా చేయాలన్నారు. గ్రామీణాభివృద్ధిని సామాజిక బాధ్యతగా తీసుకొని పనులు చేపట్టాలన్నారు. పారిశుద్వానికి సంబంధించి జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. పారిశుద్ధ్యం మరియు తాగునీటి సమస్యలపై టోల్ ఫ్రీ నెంబర్ 79938-12160 ఫోన్ చేసి పారిశుద్ధ్య సమస్యలపై ఫిర్యాదులు ఇవ్వచ్చన్నారు.

### జిల్లా నలుమూలల నుండి వచ్చిన కొన్ని వినతులు.

1) రుద్రవరం మండల గ్రామ వాస్తవ్యుడు అబ్దుల్ రెహమాన్ ఉపాధి పనులు చేసినా మూడు నెలల నుండి అకౌంట్ లో డబ్బులు జమ అవటం లేదని... కరువు పని వేతనాలను జమ చేయాలని కోరుతూ జిల్లా రెవెన్యూ అధికారికి దరఖాస్తు సమర్పించుకున్నారు.

2) బండి ఆత్మకూరు మండలం బి.కోడూరు గ్రామానికి చెందిన ఏసుదాసు తన ఇంటి ఖాళీ స్థలంలో వెంకటేశ్వర్లు అనే వ్యక్తి సీసీ రోడ్డు కు ఆనుకొని బాత్ రూమ్ నిర్మించుకున్నారని.... ఆ స్థలం తనకు సంబంధించినదని చెప్పినా వినకుండా నిర్మించుకున్నాడని... అడిగితే మాపై దాడికి వస్తున్నాడని నా సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా రెవెన్యూ అధికారికి దరఖాస్తును సమర్పించుకున్నారు.

3) జూపాడుబంగ్లా మండలంలోని ఎన్ ఎస్ సి క్వార్టర్స్ లో కొన్ని రోజుల నుండి తీవ్ర నీటి కొరత మరియు కరెంట్ సమస్య ఉన్నదని ఆ వీధిలో దాదాపు పది కుటుంబాలు నివాసముంటున్నామని.... నీరు, కరెంట్ కొరత వల్ల చాలా ఇబ్బందుల వల్ల పడుతున్న సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా రెవెన్యూ అధికారికి దరఖాస్తును సమర్పించుకున్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 182 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ డిఆర్ఓఆదేశాలు జారీ చేశారు.

# జిల్లా పోలీసు "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యక్రమానికి 105 ఫిర్యాదులు

**-బాధితుల సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి.**

**-జిల్లా అడిషనల్ ఎస్పీ కె.ప్రవీణ్ కుమార్ .**

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 05:

నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కె. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిర్యాదిదారుల నుంచి 105 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా పరిష్కారం చూపాలని ఆదేశించారు.



ఈ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యాక్రమంలో సివిల్ తగాదాలు,కుటుంబ కలహాలు,అన్నదమ్ముల ఆస్థి పంపకాలలో మనస్పర్దలు మొదలగునవి ఉన్నాయి. బండి ఆత్మకూరు మండలం నారాయణపురం గ్రామంకు చెందిన రామలీలావతమ్మ హైదరాబాద్ నగరంలో ఉషోదయం కాలనీలో G-1 ప్లాట్ 49 లక్షలకు అమ్మకానికి పెట్టి నా వద్ద నుండి 35 లక్షలు తీసుకొని నాలుగు నెలల తర్వాత రిజిస్ట్రేషన్ చేయిస్తానని చెప్పి నాకు తెలియకుండా వేరే వాళ్ళకి ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయించి నాకు నమ్మకద్రోహం, మోసం చేసిందని నాకు న్యాయం చేయండని నంద్యాల పట్టణానికి చెందిన ఎం.రామచంద్రయ్య జిల్లా అడిషనల్ ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

వెలుగోడు గ్రామంనకు చెందిన శివయ్య( కార్పెంటర్) అనే వ్యక్తికి ఫర్నిచర్ చేయుటకు 40 వేలు అడ్వాన్స్ గా ఇచ్చాను. ఇప్పటికీ మూడు నెలలు దాటినా కూడా ఫర్నిచర్ చేయకుండా డబ్బులు ఇవ్వకుండా తిప్పుతూ ఉన్నాడని నాకు న్యాయం చేయండని గిద్దలూరుకు చెందిన బి.గుండయ్య జిల్లా అడిషనల్ ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

మార్కాపురం మండలం రాయవరం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు హిందీ టీచర్ గా పనిచేస్తున్న షేక్ .ఖాసిం వలి అల్లా తన కుటుంబ అవసరాల నిమిత్తం నా వద్ద 7,06,761/-రూపాయలను అప్పుగా తీసుకొని కొంత ఇచ్చినాడు. ఇంకా 2,97,730/- రూపాయలను ఇవ్వకుండా ఉద్దేశపూర్వకంగా ఎగవేయాలని చూస్తున్నాడని నా డబ్బులు నాకు ఇప్పించండని నంద్యాల సాయిబాబా నగర్ కు చెందిన షేక్ కరీముల్లా జిల్లా అడిషనల్ ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

# ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు హర్షనియం..!

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 05:

నంద్యాల సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ నంద్యాల పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ ఎస్సీలను ఏ.బి.సి.డి.లుగా వర్గీకరించాలన్నదే భారత కమ్యూనిస్టు పార్టీ గతము నుండి చెబుతున్నది.

ఎస్సీ వర్గీకరణ అంశంపై ఏకాభిప్రాయంతో ఉన్నది. గత 30 సంవత్సరాల నుండి ఈ




పోరాటానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐగా మద్దతు తెలుపుతూ ఉంది గతంలో ఏబీ బర్ధన్ గారు సిపిఐ జాతీయ కార్యదర్శిగా ఉన్నప్పుడు జాతీయ సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది.

మా సిపిఐ ఎంపీలు సురవరం సుధాకర్ రెడ్డి గారు గురుదాస్ దాస్ గుప్తా గారు అప్పట్లోనే పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ అంశాన్ని మాట్లాడడం జరిగింది ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర పార్టీలకు ఉందంటూ సుప్రీంకోర్టు తీర్పు వెలవడించింది సుప్రీంకోర్టు తీర్పు ఫలితంగా జనాభా పదిపాదికన ఎస్సీలకు రిజర్వేషన్లపై రాష్ట్రాలకు అధికారాన్ని కల్పించడానికి సిపిఐ స్వాగతిస్తున్నది కనుక రాష్ట్ర ప్రభుత్వం కూడా వెంటనే ఎస్సీ వర్గీకరణ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సమితిగా తెలియజేయడమైనది.

# నీటి వృధా అయ్యే ప్రతి చోట ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలి

**-సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి**




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 05: భూమి బ్రతకాలంటే లక్షన్నర కోట్ల మొక్కలు నాటి మహా వృక్షాలుగా చేయాలని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్న నేపథ్యంలో మన దేశంలోను, రాష్ట్రంలోను, జిల్లాల్లోను,మండలాల్లోను, గ్రామాల్లోను చెట్లు లేకపోతే భూమి పై కాలుష్యం పెను ప్రమాదంగా మారుతుందని,మనిషికి ప్రాణవాయువు అయిన ఆక్సిజన్ విడుదల చేస్తూ ఆరోగ్యాన్ని అందించడంలో చెట్లు కీలకమైనవి. కాబట్టి చెట్టు లేకపోతే మనిషి భూమిపై జీవించలేడు. చెట్లు అవస్యకత గురించి ప్రజల్లో విశృత అవగాహన కల్పించి మొక్కలు నాటి వాతావరణ కాలుష్యాన్ని నివారించే కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని,అలాగే ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసి భూగర్భ జలాలు పెంపొందించడానికి నీటి వృధా అయ్యే ప్రతి చోట ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయించి నీటిని వృధా చేయకుండ జల సంక్షోభాన్ని అరికట్టాలని ,అలాగే డయేరియా విజృంభిస్తున్న నేపథ్యంలో డయేరియా మరియు ఇతర అనారోగ్య సమస్యలు రాకుండా రోడ్డు ఇరుపక్కల అమ్ముతున్నటువంటి టిఫిన్స్, బజ్జి, వడలు ఆహార పదార్థాలపై దుమ్ము ధూళి పడకుండా వ్యాపారస్తులకు అవగాహణ కలిగించాలని అలాగే గోబీ నూడిల్స్ లో హానికరమైన రసాయనాలు వాడకుండా వ్యాపారస్తులకు అవగాహన కల్పించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ఆగష్టు 05వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో కలెక్టర్ ఆఫీస్ నందు ఏర్పాటుచేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో నంద్యాల జిల్లా డిఆర్ఓ (జిల్లా రెవెన్యూ అధికారిణి) శ్రీమతి పద్మజ మేడం గారికి సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి వినతి పత్రాలు అందించారు. ఈ సందర్బంగా వారు మాట్లడుతూ నంద్యాల జిల్లా లో మెయిన్ రోడ్లు నందు అవకాశం ఉన్నచోట్ల రోడ్డు ఇరుపక్కల చెట్లను నాటే ఏర్పాటు చెయ్యాలని జిల్లాలోని అన్ని వీధులలో ఇంటి దగ్గర చెట్టు వేసుకునే అవకాశం ఉన్న ప్రతి ఒక్కరికి ఒక మొక్క ఇచ్చి చెట్లను పెంచే విధంగా అవగాహన కల్పించి వాతావరణ కాలుష్యాన్ని నివారించాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు అలాగే వర్షం నీరు వృథాకాకుండా భూగర్భంలోకి మళ్లించేందుకు ఇంకుడు గుంతలను కట్టించాలి. వర్షాలకు సమృద్ధిగా ప్రవహించే వరదనీరు డ్రైనేజీలు, కాలువల్లో కలిసిపోతూ నిరుపయోగంగా మారుతోంది. ఈ నీటిని ఇంకుడు గుంతల్లోకి మళ్లించి భూగర్భ జలమట్టాలు పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి వేడుకుంటున్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోకుండా మంచి ప్రణాళికలు ఏర్పాటు చెయ్యాలి. ఇప్పటికే పెద్ద పెద్ద నగరాలలో బోర్వెల్స్ ఎండిపోయాయని జలమండలి శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కావున సమాజంలోని అన్ని చేతి (బోరంగి) బోర్ల దగ్గర, వాటర్ ప్లాంట్ల దగ్గర నీరు వృధా చాలా అవుతున్నాయి.అక్కడ ప్రభుత్వం ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి నీటి వృధా కాకుండా చేయాలని ప్రభుత్వాన్ని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి వేడుకుంటున్నారు. అలాగే డయేరియా విజృంభిస్తున్న నేపథ్యంలో రోడ్ల మీద అమ్ముతున్న తినుబండారాలపై దుమ్ము ధూళి పడకుండా తగిన ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించి అలాగే కల్తీ ఆహార పదార్థాలు, కల్తీ ఆహార వస్తువులు అమ్మకుండా అవగాహణ కల్పించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ఇచ్చిన వినతి పత్రంలో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి వేడుకున్నారు.

# గండ్లెర్ రిజర్వాయర్ గేట్లు ఓపెన్ చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ ఆగస్టు 05: గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు వస్తే వర్షాలు పడవు నీరు ఉండదు ప్రజలకు రైతులకు అన్ని కష్టాలు అని అబద్ధపు మాటలు పలికిన ప్రతి ఒక్కరికి ఈరోజు సీఎం చంద్రబాబు నాయుడు మొన్న జల హారతి ఇచ్చి రైతులందరికి నీరు అందేలాగా అది కేసి కెనాల్ కావచ్చు తెలుగు గంగా కావొచ్చు ఇబ్బంది పడకుండా నీటిని అందిస్తామని భరోసా ఇచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు అదే విధంగా మీరు అందరికి కూడా ఆదేశాలు ఇచ్చి ఎక్కడ కూడా రైతులు ఇబ్బంది పడకుండా చూసుకోవాలని అలాగే చివరి ఆయకట్టువరకు నీటిని తీసుకుపోవాలని సీఎం చంద్రబాబు నాయుడు మాకు చెప్పడం జరిగింది . గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి కావచ్చు అలాగే ఎమ్మెల్యేలు కావచ్చు రైతుల నుండి డబ్బులు వసూలు చేసుకోనికే ఉన్నారు తప్ప రైతులకు దగ్గర ఉండి నీరు అందించాలని ఆలోచన చేయలేదు..కానీ చంద్రబాబు నాయుడు మాత్రం మమల్ని మాత్రం రైతులకు నీరు అందించి ప్రతి ఒక్క ఊరిలో నీరు సక్రమంగా వెళ్లే లాగా చూసుకోవాలని అధికారులకు చెప్పాలని చెప్పడం జరిగింది గండ్లెర్ ద్వారా ప్రతి ఊరికి నీటిని అందిచలని చాలా ఊర్లల్లో పిల్ల కాలువలు లేని ఊర్లకు త్వరగా పిల్లకాలువలు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం కూడా జరిగింది త్వరలోనే ప్రతి ఒక్క ఊరికి గండ్లెర్ ద్వారా వాటర్ రావడం జరుగుతుంది.

గండ్లెర్ రిజర్వాయర్ ద్వారా చుట్టుపక్కల 8 చెరువులకు నీరు అందుతుందని ఎంఎల్ఏ భూమా అఖిలప్రియ పేర్కొన్నారు.

గండ్లెర్ రిజర్వాయర్ ప్రస్తుత కెపాసిటీ పాయింట్ 3 ఉందని గతంలో ఆళ్లగడ్డ కు నీటి సమస్య ఉన్నపుడు సరిపోలేదు అని నేను కూడా అడగడం జరిగింది ప్రస్తుతం పాయింట్ 3 కెపాసిటీని పాయింట్ 8 కు తీసుకొని రావాలి అని అధికారులు చెప్పరు కచ్చితంగా సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి ఆళ్లగడ్డ ప్రజలకు నీటి సమస్య లేకుండా చేస్తానని హామీ ఇచ్చిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ.

# న్యాయవాది సుబ్బిరామిరెడ్డి పై దౌర్జన్యం చేసిన సీఐ ని సస్పెండ్ చేయాలి.

## -నంద్యాల టూ టౌన్ సీఐ రాజారెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

**-ఆళ్లగడ్డ తాలూకా న్యాయవాదుల సంఘం డిమాండ్.**

**-ఆళ్లగడ్డ కోర్టులో విధులు బహిష్కరించిన న్యాయవాదులు.**




ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ ఆగస్టు 05: ఆళ్లగడ్డ కు చెందిన ప్రముఖ న్యాయవాది పత్తి సుబ్బరామిరెడ్డిపై నంద్యాల టూ టౌన్ సీఐ రాజారెడ్డి దౌర్జన్యం చేయడాన్ని ఆళ్లగడ్డ న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. సోమవారం ఆళ్లగడ్డ బార్ అసోసియేషన్ కార్యాలయంలో మీడియా సమావేశంలో న్యాయవాది పి సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని విశ్వ నగర్ లో ఉన్న తమ మూడు సెంట్ల స్థలంలో ఈనెల రెండో తేదీ సిమెంట్ పిల్లర్లు వేసేందుకు వెళ్లిన తనపై టూ టౌన్ సీఐ రాజారెడ్డి పనిని వెంటనే ఆపాలంటూ హుకూం జారీ చేశారన్నారు. పనులు ఎందుకు ఆపాలని కోర్టు ఆర్డర్ ఏమైనా ఉందా అని ప్రశ్నించిన తనపై సీఐ రాజారెడ్డి జులం ప్రదర్శించి తనను బలవంతంగా తమ వాహనంలో ఎక్కించుకుని వెళ్లి గంట పాటు స్టేషన్లో నిర్బందించడం జరిగిందని అనంతరం తమ తోటి న్యాయవాదులు అక్కడికి రావడంతో వదిలి వేయడం జరిగిందన్నారు. నంద్యాలలోనివిశ్వ నగర్ లోని తమ అత్త పోరుమామిళ్ల పార్వతమ్మ కు మూడు సెంట్లు స్థలం ఉందని అది తన కొడుకు సుమంత్, బావమరిది చంద్రశేఖర్ పేరిట రిజిస్ట్రేషన్ ఉందని న్యాయవాది సుబ్బరామిరెడ్డి తెలిపారు.కాగా ఈ స్థలంపై కన్నేసి.. వివాదం చేస్తున్న బేకర్స్ పార్క్ యజమాని చవ్వా మనోహర్ రెడ్డి శరభారెడ్డి అనే వ్యక్తుల ప్రోత్సాహంతో సిఐ రాజారెడ్డి దౌర్జన్యంగా తన స్థలంలోకి ప్రవేశించి పనులను ఆపించడాన్ని న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. సిఐ రాజారెడ్డి, కానిస్టేబుల్స్ పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని న్యాయవాది సుబ్బరామిరెడ్డి, సహచర న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ న్యాయ వాదులు బి.నీలకంఠశ్వరం, పి.ఎస్.మహబూబ్ బాషా, బి.శివప్రసాద్ రావు ఎస్. రమణయ్య, బి.వి సుబ్బారెడ్డి, మురళీధర్ గౌడ్, పి. మురళి , రమాదేవి , మాజీ ఎజీపి షద్రక్ ,బత్తలురు మల్లికార్జున రెడ్డి, పడకండ్ల మల్లికార్జున రెడ్డి, విజయ్ బాబు, సుదర్శన్, వెంకటేశ్వర్లు,జి. గణేష్, జయచంద్ర రెడ్డి, వెంకటయ్య, రమణ రావు, జి. శ్రీనివాసులు జి. తిరుపేలు రెడ్డి, గురివి రెడ్డి, పామిలేటి ఇమ్రాన్ పి. సుబ్బయ్య, ఎం. మోహన్ రవి వి.శ్రీనివాసులు, ఓబులేసు బాబా పక్రుద్దిన్ దదాపీర్ షాహీనా బేగం సరిత సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి మిద్దె కూలి మరణించిన కుటుంబానికి 10 లక్షల చెక్కునందించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.



ఆంధ్రప్రగతి ఆళ్లగడ్డ ఆగస్టు 05:
నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం చిన్న వంగలిలో మట్టి మిద్దె కూలి ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందిన బాధిత కుటుంబాన్ని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పరామర్శించారు.ప్రొద్దుటూరు లో చదువుకుంటున్న అదే కుటుంబంలోని 2 వ కుమార్తె ప్రసన్న ను అక్కున చేర్చుకుని నికు నేనొక అక్కల వున్నానంటూ ఎమ్మెల్యే భూమా అఖిలపై ధైర్యం ఇచ్చారు.మట్టి మిద్దె కూలి ఒకే కుటుంబంలోని నలుగురు మృతి చెందిన సంఘటన నన్ను ఏంతో కలిచి వేసింది ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆవేదన వ్యక్తం చేశారు.సీఎం చంద్రబాబు నాయుడు ఆ కుటుంబానికి అండగా ఉంటామని 10 లక్షల రూపాయలు ఇవ్వడం అలాగే ఆ పాప బాగోగులు చూసుకునే నాయనమ్మకు 2 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది ఐటీ మినిస్టర్ నారా లోకేష్ అన్న తో ఈ పాప చదువు గురించి మాట్లాడం జరిగింది. కచ్చితంగా ఆ పాప ఎంత వరకు చదివిన ఎన్టీఆర్ స్కూల్ లోనే చదివిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.పాప చదువు బాధ్యతే కాకుండా పాప పెళ్లి అయ్యే వరకు నేను తోడుగా ఉంటాను అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హామీ ఇచ్చారు.అలాగే ఎక్కడైనా పాత పడిన మట్టి మిద్దెలు ఉంటే అధికారులకు తెలియజేయాలి అని ఎంఎల్ఏ భూమా అఖిలప్రియ పేర్కొన్నారు.వచ్చేది వర్ష కాలం కనుక మట్టి మిద్దె ఉన్న ప్రతి ఒక్కరు అప్రమత్తం గా ఉండాలని తెలిపారు అలాగే కొత్త బిల్డింగ్స్ కు త్వరలో వస్తానే అప్లై చేసుకోవాలని ఎంఎల్ఏ భూమా అఖిలప్రియ తెలిపారు.

# నంద్యాల జిల్లా నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి కల్పించండి.

**-నంద్యాల ఎం.పి డా. బైరెడ్డి శబరి.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 05:
నంద్యాల లోక్ సభ పరిధిలోని యువత వలసలు ఆపాలని, నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డా. బైరెడ్డి శబరి కోరారు.సోమవారం లోక్ సభలో కార్మిక, ఉపాధి శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ను నంద్యాల ఎంపి డా. బైరెడ్డి శబరి కోరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ నుంచి, ముఖ్యంగా నంద్యాల జిల్లా నుండి నిరుద్యోగ యువత ప్రతి ఏటా దేశంలోని ఇతర ప్రాంతాలకు ఉద్యోగ, ఉపాధి కోసం వలసలు పోతున్నారని, నిరుద్యోగ యువత వలసలు కేంద్రం వెంటనే ఆపేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం 2024-25 బడ్జెట్‌లో ప్రధానమంత్రి ప్యాకేజీలో ప్రకటించిందని, ఈ 5 సంవత్సరాల వ్యవధిలో 4.1 కోట్ల మంది యువతకు ఉపాధి, నైపుణ్యం, ఇతర అవకాశాలను సులభతరం చేయడానికి 5 పథకాలు, కేంద్ర వ్యయంతో రూ. 2 లక్షల కోట్లు. తాజా వార్షిక నివేదికలలో అందుబాటులో ఉన్న డేటా ప్రకారం, వ్యవసాయ రంగంలో సాధారణ స్థితిలో ఉన్న కార్మికుల శాతం 2022-23లో 45.8%గా ఉందని, తాజా వార్షిక నివేదికలలో అందుబాటులో ఉన్న డేటా ప్రకారం, 2017-18 నుండి 2022-23 వరకు, 15-29 సంవత్సరాల వయస్సు గల యువతకు సాధారణ స్థితిపై అంచనా వేయబడిన లేబర్ ఫోస్ పార్టిసిపేషన్ రేట్ ఈ రెండింటిలోనూ పెరుగుతున్న ట్రెండ్‌ను కలిగి ఉందని, దిగువ పట్టిక ప్రకారం నంద్యాల లోక్‌సభ నియోజకవర్గంతో సహా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కువ మంది యువకులు శ్రామిక శక్తిలో చేరుతున్నారని కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ వివరించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నామని, నంద్యాల జిల్లా లో యువత వలసలు ఆపేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపి శబరి కి కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి హామీ ఇచ్చారు.

# ఏఐటియుసి జాతీయ సమితి సమ్మేళనాలను జయప్రదం చేయండి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 05:
కార్మిక వర్గం కోసం నిరంతరం పోరాడే ఏఐటియుసి జాతీయ సమితి సమ్మేళనాలు సెప్టెంబర్ 1 2 3వ తేదీ లలో విశాఖపట్నంలోని స్టీల్ ప్లాంట్ నందు జరుగుతున్నాయని ఈ సమావేశానికి దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి ప్రతినిధులు వస్తారని ఈ సమ్మేళనాలను జిల్లాలోని కార్మిక వర్గం జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక నంద్యాల జిల్లా సిపిఐ కార్యాలయంలో ఏఐటీయూసీ ముఖ్య సమావేశం జిల్లా అధ్యక్షులు రఘురాంమూర్తి అధ్యక్షతన జరిగినది. సుంకయ్య గారు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని బ్యాంకింగ్ ,భీమా ,రైల్వే, టెలికాం అన్నింటిలో విదేశీ పెట్టుబడులను ఆహ్వానిస్తున్నారని అన్నారు. దీనివల్ల ధనిక పేద అంతరాలు పెరిగిపోతున్నాయి గత ప్రభుత్వంలో అంగన్వాడి, మున్సిపల్ రంగాలో అనేక విరోచక పోరాటాలు చేసి ప్రభుత్వ నిర్బంధాలను యస్మాలను తలదన్నే రీతిలో సమ్మె చేశారు ఆ సమయంలో ఏ ఐ టి యు సి క్రియాశీలక పాత్ర పోషించింది అన్నారు. ఇప్పుడు వచ్చిన టిడిపి ప్రభుత్వం గ్రామాల్లో మధ్యాహ్న భోజన పథకం ,ఆశ, అంగన్వాడి, స్కూల్ స్కావెంజర్లపై రాజకీయ దౌర్జన్యం చేస్తున్నారని వీటిని ఆపకపోతే రాష్ట్ర వ్యాప్తంగా చేపడతామని హెచ్చరించారు. అనంతరం జాతీయ సమితి సమ్మేళనాల వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డి శివ బాలకృష్ణ ,నంద్యాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి శ్రీనివాసులు ,బి శ్రీనివాసులు, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు అన్వర్ ,అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి జులేఖ, తిరుపాలమ్మ ,మధ్యాహ్న భోజనం నాయకురాలు విజయలక్ష్మి ,ఆటో యూనియన్ నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.